విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

మంగళవారం 14, మే- 2024 4 పేజీలు

ఓటేసి తిరిగెళుతున్న వ్యక్తి మృతి

విశాలాంధ్ర-గుడ్లూరు : మండల కేంద్రమైన గుడ్లూరు మిట్టపాలానికి చెందిన వల్లెపు కొండయ్య ఓటు వేసి బయటకు వస్తూ మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం గుడ్లూరు మిట్ట పాలెనికికు చెందిన వల్లెపు కొండయ్య(62) గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి బాధపడుతూ ఉన్నారు. సోమవారం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో తన ఓటు వినియోగించుకునేందుకు వచ్చి తన ఓటును వినియోగించుకున్న అనంతరం బయటకొచ్చి ఒకసారి గా కుప్పకూలి పోయాడు. వెంటనే బంధువులు అతనిని దగ్గరలోని ఆస్పత్రికి తీసుకెళ్లగా అతను మరణించినట్లు వైద్యులు తెలియజేశారు. మృతిపై బంధువులు సానుభూతి వ్యక్తం చేశారు.

పోలింగ్ ప్రశాంతం.. ఓటింగ్ 75 శాతం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: 2024 సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియ జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో సోమవారం ఉదయం ఏడు గంటలకు మొదలైన పోలింగ్ రాత్రి వరకు కొనసాగింది. ఉదయం నుంచి అన్ని పోలింగ్ స్టేషన్ల వద్ద క్యూలైన్లలో ఓటర్లు బారులు తీరి పెద్ద ఎత్తున ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మహిళలు, వృద్ధులు, యువత పెద్ద ఎత్తున ఓటు హక్కు వినియోగించుకున్నారు. సోమవారం సాయంత్రం ఐదు గంటల వరకు జిల్లా వ్యాప్తంగా సుమారు 70 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. ఉదయం 9గంటలకు 9.51 శాతం, 11 గంటలకు 23.77 శాతం, మధ్యాహ్నం ఒంటిగంటకు 42.38 శాతం, మూడు గంటలకు 58.14 శాతం, సాయంత్రం ఐదు గంటల వరకు 69.95 శాతంగా పోలింగ్ నమోదయింది. సాయంత్రం 6 గంటల తరువాత కూడా పెద్ద ఎత్తున ఓటర్లు ఓటేసేందుకు క్యూలైన్లు వేచి ఉన్నారు. సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఓటర్లకు అధికారులు ఓటు హక్కు కల్పించారు. జిల్లా వ్యాప్తంగా 2470 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియ కొనసాగగా, వెబ్ కాస్టింగ్ ద్వారా నెల్లూరు మున్సిపల్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పోలింగ్ సరళిని కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో నెలకొన్న చిన్నచిన్నసమస్యలను అధికారులతో చర్చించి వెంటనే పరిష్కరించారు. సాయంత్రం వరకు కూడా కమాండ్ కంట్రోల్ సెంటర్ లోనే పోలింగ్ సరళిని కలెక్టర్ పరిశీలించి, ఎప్పటికప్పుడు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని, అక్కడక్కడ మాక్ పోలింగ్ సమయంలో ఈవీఎంలు మొరాయించగా, సకాలంలో ఇబ్బందులు పరిష్కరించి పోలింగ్ ప్రారంభించినట్లు కలెక్టర్ చెప్పారు. సాయంత్రం 6 గంటల లోగా పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించినట్లు కలెక్టర్ చెప్పారు. ఓటు హక్కు వినియోగించుకున్న పలువురు ప్రముఖులు:నెల్లూరు డీకే డబ్ల్యూ కళాశాలలో కలెక్టర్ హరి నారాయణన్ దంపతులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిల్లాలో

2

ఓటు హక్కును వినియోగించుకున్న వేమిరెడ్డి దంపతులు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు పార్లమెంటు ఎన్డిఏ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.నెల్లూరు రూరల్ పరిధిలోని మాగుంట లేఔట్‌లోని ఎస్ఆర్కె ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చేరుకున్నారు. వారు క్యూలో నిల్చుని ఓటు వేశారు.

ఓటు హక్కు వినియోగించుకున్న నారాయణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :మాజీ మంత్రి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ ఓటు హక్కును వినియోగించుకున్నారు.నెల్లూరు నగరం రామలింగాపురంలోని 166 పోలింగ్ బూత్‌లో నారాయణ ఓటు వేశారు. బూత్‌లో పోలింగ్ సరళిని అధికారుల్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాజీ మంత్రి పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలుసజావుగా జరుగుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో నా ఓటు హక్కును 166వ బూత్‌లో వినియోగించుకున్నానని చెప్పారు.

కూటమి అభ్యర్థులదే విజయంపై లెక్కలు.!

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:కూటమి తరపున నెల్లూరు సిటీలో పోటీ చేస్తున్న మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిల విజయం తథ్యమని జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు అన్నారు. సోమవారం ఆయన జనసేన రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్లుతో కలిసి నారాయణ క్యాంపు కార్యాలయంలో భేటీ అయ్యారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం వరకు నెల్లూరు నగరంలో జరిగిన పోలింగ్ సరళిపై విశ్లేషించారు. గత 60 రోజులుగా నెల్లూరు నగరంలో జనసైనికులు కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారపర్వంలో దూసుకెళ్లారన్నారు. వారికి నారాయణ .. కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసారి కచ్చితంగా నారాయణదే విజయం ఖాయమంటూ జనసేన నేతలు ధీమా వ్యక్తం చేశారు.

ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ దంపతులు



ఓటు హక్కును వినియోగించుకున్న సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య

ఓటు వేసిన విజయసాయిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు రూరల్ నియో జకవర్గం కొండయపాలెం,191 పోలింగ్ కేంద్రంలో కుటుంబ సభ్యులతో కలిసి నెల్లూరు వైసీపీ ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి తన ఓటు హాక్కును విని యోగిం చుకున్నారు. ఆయన సతీమణి సునందరెడ్డి, కుమార్తె నేహారెడ్డి, తల్లి సుజాతమ్మ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఎన్నికలలో సహకరించిన వారికి కృతజ్ఞతలు : కే రాజు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు జిల్లాలో 72 శాతం ఓటు హక్కును వినియోగించుకోవడం ఎంతో సంతోషం.ఎంతోమంది కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు అహర్నిశలు శ్రమించి కాంగ్రెస్ విజయానికి కృషి చేశారు.వారందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు.కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాలకు ,ప్రధాన పాత్ర పోషించిన మహిళలకు ధన్యవాదాలు. అన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ విజయానికి ఎంతో కృషి చేశారు వారికి అభినందనలు. అహర్నిశలుశ్రమించిన జిల్లా డిసిసి కార్యవర్గానికి కృతజ్ఞతలు. మీడియా మిత్రులకు ధన్యవాదాలు.మీరందరూ కాంగ్రెస్ విజయానికి కృషి చేసినందుకు, ఆదరాభిమానాలకు కృతజ్ఞతలు తెలిపారు.

పోలింగ్ ప్రశాంతం.. ఓటింగ్ 75 శాతం

(మొదటి పేజీ తరువాయి)

పలువురు ప్రముఖులు క్యూలైన్లలో నిల్చుని కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. పొదలకూరు మండలం తోడేరులో మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, నెల్లూరు మాగుంట లేఔట్‌లోని ఎస్ఆర్‌కె హైస్కూల్లో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ప్రశాంతి రెడ్డి, కొండాయపాలెం గేట్ సెంటర్లోని మున్సిపల్ ప్రాథమికోన్నత పాఠశాలలో విజయ సాయి రెడ్డి, అల్లిపురంలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఆనంరామనారాయణ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆదాల ప్రభాకర్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, మేయర్ స్రవంతి ఇంకా పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించు కున్నారు.

కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్న అబ్దుల్ అజీజ్

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: ఆంధ్ర రాష్ట్రంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగానెల్లూరుపార్లమెంట్ టీడీపీఅధ్యక్షులు అబ్దుల్ అజీజ్, నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని హరనాథపురంలోగల166 వ బూత్ లో కుటుంబ సభ్యులతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

టిడిపి,వైసీపీల మధ్య ఉద్రిక్తత

విశాలాంధ్రబ్యూరోనెల్లూరు:నెల్లూరురూరల్ నియోజకవర్గ పరిధిలోని28వ డివిజన్ పొదలకూరు రోడ్డు జడ్పీ హైస్కూల్లో141 నుంచి 144 వరకు పోలింగ్ స్టేషన్లో ఉన్నాయి. జడ్పీ స్కూల్ లోపల ఉన్న ఈ పోలింగ్ బూత్ ల మాజీ కార్పొరేటర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత మదన్మోహన్ రెడ్డి ఓటర్లను అభ్యర్థిస్తూ కుర్చీ వేసుకొని ఉండడంతో తెలుగుదేశం పార్టీ నేత చెక్కసాయిసునీల్ అందుకు ప్రతిగా తాను కూడా ఒక కుర్చీ తీసుకొని అక్కడే కూర్చుని ఆయన కూడా ఓటర్లను అభ్యర్థించే పనిలో పడ్డారు ఈ సమయంలో మాజీ కార్పొరేటర్ మదన్మోహన్ రెడ్డి పోలింగ్ బూత్ లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా చెక్కాసాయి సునీల్ అందుకు అడ్డుకొని తీవ్ర అభ్యంతరం తెలియజేశారు తాను ఏజెంట్ అని లోపలికి వెళ్లే అధికారం ఉందని మదన్ మోహన్ రెడ్డి పేర్కొనగా తాను కూడా రిలీవర్ నని పేరు కొనడంతో ఇద్దరి మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగిందిబయట కుర్చీ వేసుకొని ఓటర్లను ఎలా అభ్యర్థిస్తారని సాయి సునీల్ ప్రశ్నించడంతో వివాదం తీవ్రస్థాయికి చేరిందిఅంత లోపల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాజా నాయుడు ఆ ప్రాంతానికి చేరుకొని మదన్ మోహన్ రెడ్డి తో వాగ్వాదానికి దిగారు ఓ దశలో మదన్ మోహన్ రెడ్డి సాయి సునీల్ సవాళ్లు చేసుకునే పరిస్థితి నెలకొంది నువ్వెంత అంటే నువ్వెంత అంటూ బాహాబాహీ కి దిగిపోయారు ఇంతలో పోలీసులు స్పందించి వివాదం మరింత పెద్దది కాకుండా నచ్చజెప్పి ఇరువురిని పంపి వేశారు

కందుకూరులో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు నియోజకవర్గంలో చెదురు, మదురు ఘటనలు మినహా ,ప్రశాంతంగా పోలింగ్ కందుకూరు నియోజకవర్గంలో సోమవారం జరిగింది. సాయంత్రం ఐదు గంటలకు రమారమి 74 శాతానికి పైగా పోలింగ్ నమోదు కావడం రికార్డుగా చెప్పవచ్చు. గతంలో ఎన్నడు లేనివిధంగా మండుటెండను సైతం లెక్కచేయకుండా, వయోజనులు, వృద్ధులు, వికలాంగులు ఉత్సాహంతో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కందుకూరు ఎన్నికలచరిత్రలో అత్యధిక పోలింగ్ శాతం నమోదు కావడం ఏ సంకేతాన్ని ప్రతిబింబిస్తుందోనని రాజకీయ విశ్లేషకులు యోచిస్తున్నారు.. ప్రతి ఒక్క ఓటరు తన విహిత ధర్మంగా ఓటు హక్కును వినియోగించుకోవడం కనిపించింది. అంతర్ రాష్ట్రాల్లో ఉన్న విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారస్తులు సైతం తమ తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి మొగ్గు చూపారు. మొత్తం మీద కందుకూరు పట్టణంతో పాటు, నెల్లూరు జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో కూడా పోలింగ్ శాతం గణనీయంగా పెరగడం కనిపించింది. పోలీస్, రెవెన్యూ యంత్రాంగం కూడా శాంతి భద్రతలను పరిరక్షించడంలో తమ వంతు పాత్రను పోషించింది.. నియోజకవర్గంలో ఓగూరు, వెంకటాద్రిపాలెం,కరేడు లోని టెంకాయచెట్ల పాలెంలో కొన్ని ఘటనలు మినహా, మిగతా నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరగడం కనిపించింది. ట్రాన్స్ జెండర్లు సైతం తమ ఓటు హక్కును వినియోగించుకోవడంలో ఉచ్చుకత ను చూపారు. మొత్తం మీద నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకోవడం కనిపించింది. వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి బుర్ర మధుసూదన్ యాదవ్ ,,తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు నియోజకవర్గంలోని పలు పోలింగ్ బూతులను సందర్శించడంతోపాటు, వారి వారి ఓటు హక్కును ఉదయాన్నే కుటుంబ సమేతంగా వినియోగించుకోవడం జరిగింది.

ఓటు కోసం పోటెత్తిన జనం

విశాలాంధ్ర-ముత్తుకూరు : సర్వేపల్లి నియోజకవర్గంలోని ముత్తుకూరు మండలంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మండలంలో 20 పంచాయితీలకు గాను 57 పోలింగ్ బూత్లను అధికారులు ఏర్పాటు చేశారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభించాల్సి ఉండగా, ఎండలు అధికంగా ఉండడంతో ఓటర్లు ఉదయం 6 గంటల నుండి ముత్తుకూరులో క్యూలో నిల్చుకున్నారు. దీంతో మాక్ పోలింగ్ ప్రక్రియ పూర్తి కావలసి ఉండగా అధికారులు ఏడు గంటలకే ప్రారంభించారు. ముత్తుకూరు, నేలటూరు, దొరువుల పాలెం, వల్లూరు, పంట పాలెం, పంచాయతీలలో ఉదయం నుండి ప్రజలు బారులు తీరారు. మల్లూరు పంచాయతీలోని కుమ్మరమెట్ట పోలింగ్ బూతులో మతిస్థిమితం లేని వ్యక్తి ఓటు వేసేందుకై వెళ్లి ఈవీఎం విచ్చలవిడిగా నొక్కడంతో ఈవీఎం మొరాయించింది. దీంతో సుమారు గంటసేపు పోలింగ్ ప్రక్రియ ఆగిపోయింది. తర్వాత టెక్నీషియన్ వచ్చి దానిని రిపేరు చేయడంతో తదుపరి ప్రక్రియ ప్రారంభమైంది. ఓటర్లు ఎక్కువగా ఉండటంతో నేలటూరు, దొరువుల పాలెం పంచాయతీలలో రాత్రి 10 గంటల వరకు ఎన్నికల ప్రక్రియను కొనసాగించాల్సిన దుస్థితి నెలకొంది. ముత్తుకూరు, పంటపాలెం పంచాయతీలలో మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించి ఓటర్లకు నమస్కారం చేసి వెళ్లారు. అలాగే టిడిపి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, టిడిపి సర్వేపల్లి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముసునూరు వారి పాలెం, నేలటూరు లలో జరుగుతున్న ఓట్ల ప్రక్రియను పరిశీలించారు. అర్ధరాత్రి దాకా పోలింగ్ ప్రక్రియ సాగడంతో పోలింగ్ పర్సంటేజ్ పూర్తిస్థాయిలో అందలేదు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన టీడీపీ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

విశాలాంధ్రబ్యూరో నెల్లూరు : నెల్లూరు పార్లమెంట్ ఎన్డీఏ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పోలింగ్ సందర్భంగా పోలింగ్ కేంద్రాలను విస్తృతంగా పరిశీలించారు. నెల్లూరు నగరంలోని కపాడిపాలెంలోని పింక్ పోలింగ్ కేంద్రం, జెండా వీధి, నెల్లూరు రూరల్ పరిధిలోని డీకేడబ్ల్యూ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. పోలింగ్ సరళిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న కావ్య క్రిష్ణారెడ్డి

- పోలింగ్ బూత్ లు పరిశీలన
- విజయం తథ్యం అన్న నేతల సంకేతాలతో సంబరాలు

విశాలాంధ్ర - కావలి : ఎన్డీఏ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి గారు ముసునూరు జడ్పి హైస్కూల్ లోని పోలింగ్ బూత్ లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయాన్నే ఓటు హక్కు వినియోగించుకోవడానికి బారులు తీరిన ప్రజలను చూసి సంతోషం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం పై ఉన్న కసి స్పష్టంగా ఓటర్లలో కనబడుతుందన్నారు. రాష్ట్రంలో 160 పైగా సీట్లు కూటమి సాధిస్తుందని ఆయన తెలిపారు. అనంతరం కావలి పట్టణంలో జరుగుతున్న ఎన్నికల సరళిని ఆయన పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలని కోరారు. బారులు తీరిన ఓటర్లు టీడీపీ కి అనుకూలమన్న సంకేతాలతో సాయంత్రం టీడీపీ కార్యాలయంలో సంబరాలు నిర్వహించారు.

పోలీసుల దురుసుతనంపై ఆగ్రహించిన గ్రామస్తులు

విశాలాంధ్ర-అనంతసాగరం : ఆత్మకూరు నియోజకవర్గం అనంతసాగరం మండలంలోని కమ్మవారిపల్లి గ్రామంలో సోమవారం సార్వత్రికఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూసేందుకు వచ్చిన స్పెషల్ పోలీసులు స్థానిక గ్రామంలో పోలింగ్ బూత్ నెంబర్ 73 పరిసర ప్రాంతాల్లో నిషేధిత ప్రాంతం గీత అవతల ఉన్న గ్రామస్థులపై దురుసుగా ప్రవర్తించడంతో ఆ పోలీస్ అధికారి పై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న అనంతసాగరం , సోమశిల సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీసులు కమ్మవారిపల్లి గ్రామంలో శాంతిభద్రతలను ఎలాంటి విఘాతం కలగకుండా తగినచర్యలు తీసుకొని ప్రశాంతవాతావరణంలో ఎన్నికలు జరిగేవిధంగా చర్యలు చేపట్టారు. మండలంలోని అగ్రహారం, మినగల్లు గ్రామాలలో టిడిపి వైసిపి పార్టీల వారు ఘర్షనలకు దిగడంతో పోలీసులు జోక్యంచేసుకొని ఎన్నికలు ప్రశాంతంగా తిరగడానికి తగుచర్యలు చేపట్టారు. అనంతసాగరం మండలంలో అన్ని గ్రామాలలోని పోలింగ్ బూత్లలో చదురుమదురు సంఘటనలు తప్పా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.

వెల్లివిరిసిన ఓటరు చైతన్యం

చెదురు మదురు ఘటనలు మినహా నెల్లూరు జిల్లాలో సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగిసింది. 6 గంటల సమయానికి ఓటర్లు క్యూలో నిలుచున్న వారికి ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు. నెల్లూరు జిల్లా వ్యాప్తంగా ఓటరు చైతన్యం వెల్లివిరిసింది. ఓటర్లు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లో కూడా ఓటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఓటింగ్ సరళికి ఈ దృశ్యమాలికే నిదర్శనం..

రాపూరు నుండి బెంగుళూరుకు ప్రత్యేక బస్సు- ఆర్టీసీ డీఎం అనిల్ కుమార్

విశాలాంధ్ర – రాపూరు : రాపూరు నుండి బెంగుళూరుకు ఆర్టీసి రాత్రి 8 గంటలకు సర్వీస్ బస్సు వున్నది ఎలక్షన్ సందర్భంగా 13 వ తేది సోమవారం 14 వ తేది మంగళవా రం ఆదనంగా రాత్రి 8 గంటలకు స్పెషల్ సర్వీస్ సాదారణ చార్జీలతో ప్రత్యేకంగా సర్వీస్ ను ప్రయాణికుల కోసం ఏర్పాటు చెయ్యడం జరిగింద ని డిపోమేనెజర్ వై.అనిల్ కూమార్ తెలియజెసారు.

ఓటర్లకు వసతులు ఏర్పాటులో అధికారులు విఫలం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు జిల్లాలోని కావలి నియోజకవర్గం లోని విశ్వదయ బాలికల ఉన్నత పాఠశాల బూతు నెంబర్ 118 వద్ద ఓటర్లు నిలబడేందుకు ఉన్న ప్రదేశంలో షామియానాలు ఏర్పాటు చేయకపోవడంతో ఎండ తీవ్రతతో క్యూలో నిలబడి ఉన్న హబీబా అనే మహిళ కళ్ళు తిరిగి పడిపోయింది. వెంటనే ఆరోగ్యశాఖ సిబ్బంది ఆమెకు ఓఆర్ఎస్ వాటర్‌ను అందించారు.

రాపూరులో ప్రశాంతంగా పోలింగ్

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మేజర్ పంచాయతీ లో పోలింగ్ కేంద్రాలలో ఉదయం నుంచే బారులు తీరిన ఓటర్లు, మధ్యాహ్నం ఎండను కూడా లెక్క చెయ్యకుండా ఓటర్లు రావడం వికలాంగులు,వృద్దులు కూడా అది కంగా ఓట్లు వెసారు.ఓటర్ల కు నీటి వసతి సౌకర్యాలు కల్పించారు. పోలీస్,ఎన్నికల పర్యవేక్షక అదికారుల పర్యవేక్షణలో ప్రసాంతంగా ఓటింగ్ జరిగింది.

పోలింగ్ బూత్‌లను సందర్శించిన కొప్పుల రాజు



విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: కోవూరు నియోజకవర్గం లెగుంటపాడు పోలింగ్ బూత్‌లను పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల రాజు , డీసీసీ అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి,కోవూరు అసెంబ్లీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి,బుజ్జయ్య సందర్శించారు.

ఓటర్లలో కసి కనిపించింది.. టీడీపీ అధికారంలోకి రావడం ఖాయం - టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : పోటెత్తిన ఓటర్లలో వైసీపీ ప్రభుత్వం పై కసి కనిపించిందని.. వైసీపీ భూస్థాపితం కావడం ఖాయమని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులతో ఓటు హక్కు వినియోగించుకున్న ఆయన అనంతరంమీడియాతో మాట్లాడారు.. ఉదయాన్నే క్యూలైన్‌లో ఉన్న ఓటర్లను చూస్తుంటే ప్రజలు ఎంత విసిగిపోయారో అర్ధంఅవుతుందన్నారు. రాష్ట్రంలో ఒక మంచి తీర్పు ప్రజలు ఇవ్వబోతున్నారని కోటంరెడ్డి అన్నారు.. సంక్షేమ ప్రభుత్వానికి, భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకుని యువ ఓటర్లు ఓటేసారని.. అయన అన్నారు. ముఖ్యమంత్రిగా అసెంబ్లీలో అడుగు పెడతానని చంద్రబాబు చేసింది శబధం నెరవేరబోతుందన్నారు.

పోలింగ్ స్టేషన్ పరిశీలించిన వైకాపా ఎంపీ అభ్యర్థి గురుమూర్తి

విశాలాంధ్ర -మనుబోలు : మండల కేంద్రంమైన మనుబోలు హైస్కూల్లోని పోలింగ్ స్టేషన్ను సోమవారం వైకాపా ఎంపీ అభ్యర్థి గురుమూర్తి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికలు సజావుగా జరుగుతుందా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ జరుగుతున్న ఎన్నికల్లో 25 ఎంపీ సీట్లు 153 ఎమ్మెల్యే సీట్లు వైకాపాయసం చేసుకుంటుందని భరోసా వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు అందజేసిన సంక్షేమమే ఆయనకు శ్రీ రామ రక్షా అని అన్నారు. రాష్ట్రంలోని 153 అసెంబ్లీ స్థానాల్లో వైకాపా ఫ్యాను గాలి ఇస్తుందని అన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో గతంలో లాగానే అత్యధిక మెజార్టీ సాధిస్తామని అన్నారు. ఆయనతో పాటు కోడూరు కల్పలత, మండల కన్వీనర్ హరి గోపాల్ రెడ్డ, అన్నమాల ప్రభాకర్‌రెడ్డి, దయాకర్, పట్టాభి, గిద్దండి రమణయ్య,పెంచలయ్య తదితరులు ఉన్నారు.

ఉలవపాడులో పోలింగ్ ప్రశాంతం

విశాలాంధ్ర – ఉలవపాడు :సార్వత్రిక ఎన్నికలు మండల పరిధిలో చెదురు ముదురు సంఘటనల మినహా ప్రశాంతంగా జరిగాయి.మండల పరిధిలోని టెంకాయచెట్ల పాలెం, చాగాళ్ళు, భీమవరంలో చిన్న చిన్న అల్లర్లు తప్ప మిగతా అన్ని పోలింగ్ కేంద్రాల లో ప్రశాంతంగా ముగిసాయి.వైసీపీ అభ్యర్థి బుర్రా మధుసూదన్ రావు మరియు తెలుగుదేశం అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు పలు పోలింగ్ బూత్ లను పరిశీలించి ఎన్నికల తీరు ను పరిశీలించారు.

పోలింగ్ సరళిని పరిశీలించిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు నగరంలోని వివిధ ప్రాంతాలలో పోలింగ్ సరళినిని వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి తొలుత ఆయనతన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఓటింగ్ సరళి పరిశీలించారు. అక్కడ ఉండే సమస్యలను స్థానిక పోలింగ్ అధికారులకు తెలియజేశారు నెల్లూరు 5 వ డివిజన్ జాకీర్ హుస్సేన్ నగర్ ఉర్దూ స్కూల్లో 16 డివిజన్ శ్రీ చైతన్య స్కూల్లో స్వామి దాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో, ఏసీ నగర్15వ డివిజన్ సత్యసాయిస్కూల్లో,రంగనాయకుల పేట 52వ డివిజన్ మున్సిపల్ స్కూల్లో, వెంకటేశ్వరపురం 53, 54వ డివిజన్లకు సంబంధించిన మున్సిపల్ స్కూల్ పోలింగ్ కేంద్రంలో ఆయన ఓటింగ్ సరళిని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మనుక్రాంత్రెడ్డి,ఓబిలిరవిచంద్ర,పోలంరెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి ,వేనాటి శ్రీకాంత్ రెడ్డి,ముజీర్, జమీర్, తదితరనాయకులుపాల్గొన్నారు.

బస్సులులేక ప్రయాణికుల ఇబ్బందులు

విశాలాంధ్ర -రాపూరు : ఎన్నికల ఓటింగ్ సందర్భంగా రాపూరు ఆర్టీసి బస్సులు ఎన్నికలకు పంపడంతో ఆదివారం,సోమవారం ప్రయాణికుల నానా ఇబ్బందులు పడ్డారు. రాపూరు డిపోలో 46 బస్సులలో 39 బస్సులు ఎలక్షన్‌కు పంపడంతో 7 బస్సులు నెల్లూరు, గూడూరు, వెంకటగిరి, పెంచలకోన, కోడూరు, రాజంపెట,కు తిరిగాలి, బస్సులు లేక ప్రయాణికుల బాధలు వర్ణనాతీతం, ఆటోల్లో అధిక చార్జీలతో ప్రయాణీకులు ఇబ్బందికరంగా గమ్య స్థానానికి చేరుకున్నారు.

పోలింగ్ స్టేషన్ సందర్శించిన సోమిరెడ్డి కోడలు శృతి రెడ్డి

విశాలాంధ్ర -మనుబోలు : మనుబోలు పోలింగ్ స్టేషన్లో సోమిరెడ్డి కోడలు శృతిరెడ్డి సోమవారం సందర్శించారు. పోలింగ్ సజావుగా సాగుతుందా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సర్వేపల్లి లో సైకిల్ ప్రభంజనం సృష్టించారు. నియోజకవర్గ వ్యాప్తంగా సైకిల్ జోరు సాగిందని అన్నారు. సోమిరెడ్డి ఎమ్మెల్యే కావడం అని అన్నారు .ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజలు ఓటుతో సమాధానం చెప్పారని విమర్శించారు. సోమిరెడ్డి గెలుపు దేయంగా పనిచేసిన నాయకులు కార్యకర్తలు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగ పోలింగ్ సజావుగా సాగేందుకు చర్యలు చేపట్టిన అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఆమెతో పాటు మండల టిడిపి నాయకులు కలికి రమేష్ రెడ్డి, రాయపాటి కిరణ్, చింతల వెంకటేశ్వర్లు దండు శేఖర్ రెడ్డి తదితరులు వున్నారు.